క్లుప్తంగా

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న సింగిల్‌విండో డైరెక్టర్ శ్రీనివాస్ తదితరులు

కడ్తాల్: ముఖ్యమంత్రి సహాయనిధి ఆపదలో ఉన్న నిరుపేదలకు వరమని సింగిల్‌విండో డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మండల పరిధి రావిచేడ్ గ్రామానికి చెందిన చెన్నమోని జంగయ్యకు రూ.60 వేలు, మార్చె అర్జున్‌కు రూ.42 వేలు, అనేగాని సత్తయ్యగౌడ్‌కు రూ.26 వేలు, మహేశ్వరికి రూ.44 వేలు మంజూరయ్యాయి. ఈ మేరకు మంగళవారం రావిచేడ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను శ్రీనివాస్ అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విఠలయ్యగౌడ్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు జనార్దన్‌గౌడ్, నాయకులు రమేశ్, రవికుమార్, పారేశ్, యాదయ్య, వెంకటేశ్, పవన్‌కుమార్, రాంరెడ్డి, భాస్కర్‌నాయక్, శ్రీశైలం యాదవ్, మల్లయ్య, సంతోష్ కుమార్, యాదయ్య, రాజు, రాములు, మహ్మద్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య



బడిబాట కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

మాడ్గుల: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని తెలంగాణ బ్లాక్ వాయిస్ అధ్యక్షుడు శ్రీధర్ గోవిందు అన్నారు. మంగళవారం మండల పరిధి అప్పారెడ్డిపల్లి గ్రామంలో ముందస్తు జయశంకర్ బడిబాట కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారంలో వారు మాట్లాడుతూ.. ప్రైవేటుకు దీటుగా సర్కారు బడుల్లో మౌలిక వసతులున్నాయని, శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో బోధన అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉచిత పాఠ్య, నోటు పుస్తకాలు, రెండు జతల బట్టలు ఇవ్వడంతో పాటు అల్పాహారం, రాగి జావ, సన్నబియ్యంతో కూడిన మధ్యాహ్న భోజనం ఉంటుందని వివరించారు. ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

భూ పరిహారం పెంచండి



ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

కడ్తాల్: బీదర్ నుంచి కడ్తాల్ మండల కేంద్రం మీదుగా, మహేశ్వరం పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వరకు నిర్మిస్తున్న 765 కేవీ హైటెన్షన్ లైన్‌కు సంబంధించి.. భూ విలువ ఆధారంగా పరిహారం పెంచి ఇవ్వాలని భూ బాధిత రైతులు కోరారు. ఈ మేరకు మంగళవారం కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డికి వినతిప్రతం అందజేశారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, వారం రోజుల్లో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆర్డీఓ హామీ ఇచ్చారని వారు తెలిపారు. రైతులు రాములు, కృష్ణ, నర్సింహా, శ్రీరాములుగౌడ్, వెంకటేశ్, యాదయ్య, జంగయ్య ఉన్నారు.

రాజ్యాంగాన్ని గౌరవించాలి



పాఠశాలలో రాజ్యాంగ పుస్తకాలను అందజేస్తున్న నాయకులు

మాడ్గుల: పవిత్రమైన భారతదేశ రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని యూత్ కాంగ్రెస్ కల్వకుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు దళపతి గౌడ్ అన్నారు. మంగళవారం మండల పరిధి ఇర్విన్‌లో జిల్లా ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో విద్యార్థులకు రాజ్యాంగ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతిరోజు రాజ్యాంగ పీఠిక చదివి, అందరితో ప్రతిజ్ఞ చేయించాలని, తమ హక్కులను తెలుసుకోవాలని సూచించారు. స్త్రీల విద్య, అభివద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రి బాయ్ పూలే.. కులమతాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అని కొనియాడారు. ఆమె ఆశయ సాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు పర్వతాలు, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఆర్థిక సహాయం

ఇబ్రహీంపట్నం: కుర్మసంఘం ఎలిమినేడు సభ్యులు అదే గ్రామానికి చెందిన బజారు భిక్షపతి కుటుంబాన్ని మంగళవారం పరామర్శించారు. రూ.1.54 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల ఇంటి ఎదుట గేట్ కూలిన ఘటనలో భిక్షపతి కూతురు మృతిచెందగా, కుమారుడు కాలు విరిగి చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే.

85 శాతంతో 'ఆదర్శం'



మానస, ఎంపీసీ 979/1000



వైష్ణవి, బైపీసీ 974/1000

యాచారం: మండల పరిధి గునుగల్ ఆదర్శ కళాశాల సెకండియర్‌లో 85 శాతం ఉత్తీర్ణత సాధించిందని ప్రిన్సిపాల్ లావణ్య తెలిపారు. వివిధ గ్రూపుల్లో 89 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 76 మంది పాసయ్యారని పేర్కొన్నారు. ఎంపీసీలో బి.మానస 1000 మార్కులకు 979, బైపీసీలో వి.వైష్ణవి 974 మార్కులు సాధించిందని ఆమె తెలిపారు. ఫస్టియర్ 77 మంది పరీక్ష రాయగా 60 మంది ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. ఎంపీసీలో సబావట్ పూజ 470 మార్కులకు 430, బైపీసీలో ఎం.కావేరి 440కి 397 సాధించిందిని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. యాచారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండియర్ 52 మంది పరీక్షలు రాయగా 34 మంది, ఫస్టియర్‌లో 20 మంది పరీక్ష రాయగా 9 మంది పాసయ్యారని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు.

సర్కారు కళాశాలలో మెరుగైన ఫలితాలు

ఆమనగల్లు: ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ ఫలితాల్లో మెరుగైన ఫలితాలు సాధించిందని ప్రిన్సిపాల్ మాధవరావ్ తెలిపారు. ఫస్టియర్‌లో 133 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 47 మంది, ద్వితీయంలో 117 మంది హాజరు కాగా 76 మంది ఉత్తీర్ణత సాధించారు.



సానియా, ఎంపీసీ 930



చందన, బైపీసీ 926



మల్లేశ్, సీఈసీ 906

మెరిసిన విద్యార్థులు

మాడ్గుల: ఇంటర్ ఫలితాల్లో మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభచాటారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో కె.అశ్విని 1000 మార్కులకు 967, బైపీసీలో బి.హాసిని 948 మార్కులు సాధించారు. ఫస్టియర్‌లో ఎంపీసీలో ఎ.ప్రవళిక 470లకు 363, బైపీసీలో కె.అంజలి 319 మార్కులతో సత్తాచాటారు. ఈ సందర్భంగా విద్యార్థులను అధ్యాపకులు, తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.



కె.అశ్విని, ఎంపీసీ 967



ఎ.ప్రవళిక, ఎంపీసీ 363

అమ్మాయిలదే హవా



సరయూ, ఎంపీసీ, 901/1000



మేఘన, ఎంపీసీ 990/1000



పూజ, బైపీసీ 992/1000



సరస్వతి, బైపీసీ 983/1000



రిషిక, బైపీసీ 983/1000



ప్రణతి, బైపీసీ 983

- ఇంటర్ ఫలితాల్లో బాలికలు ముందంజ
- అత్యధిక మార్కులతో సత్తాచాటిన గురుకుల విద్యార్థినులు
- పరవాలేదనిపించిన ప్రభుత్వ కళాశాలలు



శరత్, సీఈసీ 986/1000



దీపక్, ఎంఈసీ 981/1000



మమత, ఎంపీసీ, ఫస్ట్ ఇయర్ 467/470



హారిక, ఎంపీసీ 466/470

ఇబ్రహీంపట్నం: ఇంటర్ ఫలితాలల్లో అమ్మాయిలే ముందున్నారు. మంగళవారం వెలువడిన ఫలితాల్లో ఇబ్రహీంపట్నం నల్లకంచె బాలికల గురుకుల రెసిడెన్షియల్ కళాశాలలో మొదటి సంవత్సరంలో 98.7 శాతం, ద్వితీయంలో 98.7 శాతం విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించారు. ఫస్టు ఇయర్ బైపీసీలో 97.5 శాతం, ఎంపీసీలో 100 శాతం, సెకండ్ ఇయర్ బైపీసీలో 100 శాతం, ఎంపీసీలో 97.5 శాతంతో బాలికలదే పై చేయి. గురుకుల రెసిడెన్షియల్ బాలుర కళాశాలలో మొదటి ఏడాదిలో 73 శాతం, రెండో సంవత్సరంలో 81.81 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇబ్రహీంపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉంది. ఫస్టు ఇయర్‌లో 18.9 శాతం, సెకండ్ ఇయర్‌లో 40.2 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫస్టుఇయర్‌లో 116 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 22 మంది, సెకండ్ ఇయర్‌లో 67 మందికి 27 మంది ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ ఫస్టు ఇయర్‌లో 26.7 శాతం, సెకండ్ ఇయర్‌లో 59.9 శాతం విద్యార్థులు పాసయ్యారు.



నందిని, బైపీసీ 433/440



సౌమ్య, బైపీసీ 432/440



సుప్రియ, బైపీసీ 432/440

సత్తాచాటిన బొంగ్లూర్ ప్రభుత్వ కళాశాల



హారిక, ఎంపీసీ 466



ఆదిత్య, ఎంపీసీ 467



చరిత్‌రెడ్డి, ఎంపీసీ 991

ఇబ్రహీంపట్నం రూరల్: ఇంటర్ ఫలితాల్లో బొంగ్లూర్ ఆదర్శ కళాశాల సత్తాచాటింది. బాలికలు అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్ ఎంపీసీలో అఖిల 432 మార్కులు, సీఈసీలో చందన 435, ఎంపీసీలో సుమశ్రీ 424, బైపీసీలో డీ.గంగా భవాని 354 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో సీఈసీలో యు.హారిక 931, బైపీసీలో ఎస్.శ్రీకీర్తి 913, ఎంపీసీలో కె.అమ్ములు 909, ఎంఈసీలో కె.యోమిమా 850 మార్కులు సాధించారు. ఇదిలా ఉండగా ఇతర కళాశాలలో కప్పపహాడ్‌కు చెందిన లక్ష్మీనారాయణ, సంగీత దంపతుల కుమారుడు ఆదిత్య ఎంపీసీ ఫస్టియర్‌లో 467 మార్కులు సాధించాడు. ఎల్మినేడుకు చెందిన రాంరెడ్డి కూతురు హారిక ఎంపీసీ ఫస్టియర్‌లో 466 మార్కులు సాధించింది. పోల్కంపల్లికి చెందిన చరిత్‌రెడ్డి ఎంపీసీలో 991 మార్కులు సాధించాడు.

గురుకుల విద్యార్థి సత్తా



సందీప్, ఎంపీసీ 965/1000

అబ్దుల్లాపూర్‌మెట్: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసరలోని తెలంగాణ గురుకుల కళాశాలలో చదువుతున్న గౌరెల్లి గ్రామానికి చెందిన గ్యార సందీప్ సీనియర్ ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచాడు. ఎంపీసీ గ్రూప్‌లో 965/1000 మార్కులు సాధించి సత్తా చాటాడు.

జూనియర్ కళాశాలలో 95శాతం



యోధిత, ఎంపీసీ 904

మంచాల: ఇంటర్ ఫలితాల్లో మంచాల ప్రభుత్వ జూనియర్ కళాశాల 95 శాతం ఉత్తీర్ణత సాధించిందని ప్రిన్సిపాల్ తిరుపతయ్య తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో పరీక్షకు 84 మంది హాజరుకాగా.. 80 మంది, ఫస్టియర్‌లో 70 మందికి 51 మంది ఉత్తీర్ణత సాధించారు. రెండో సంవత్సరంలో 95 శాతం, మొదటి ఏడాదిలో 73 శాతం ఉత్తీర్ణత సాధించామని ఆయన వెల్లడించారు. నాగిళ్ల యోధిత ఎంపీసీ సెకండియర్‌లో 904 మార్కులు సాధించింది.

పోషకాహారం తప్పనిసరి

మంచాల: గర్భిణులు పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని సీడీపీఓ వినితాదేవి అన్నారు. మంగళవారం మండల పరిధి దాద్‌పల్లి గ్రామంలోని అంగన్‌ వాడీ కేంద్రంలో పోషణ పక్షం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు ఆరోగ్యం విషయంలో జాగ్రత్త పాటించాలని సూచించారు. చిరు ధాన్యాల్లో ఉండే పోషకాల గురించి వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ విద్యుల్లత, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, హంస, శంకరమ్మ, శాంతి, సునీత పాల్గొన్నారు.

గులాబీ దండు కదలిరండి..



సమావేశంలో మాట్లాడుతున్న జైపాల్‌యాదవ్

- బీఆర్‌ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయండి
- మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కడ్తాల్: బీఆర్‌ఎస్ పార్టీ రజతోత్సవ సభకు గులాబీ దండు తరలివచ్చి, జయప్రదం చేయాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో పార్టీ శ్రేణులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న సభకు నియోజకవర్గం నుంచి 35 ఆర్టీసీ బస్సులతో పాటు 300 ఫోర్ వీలర్ వాహనాలలో పార్టీ శ్రేణులు తరలి వెళ్లేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. వాల్ రైటింగ్, గోడ పత్రికల ద్వారా విస్తృత ప్రచారం చేశామని పేర్కొన్నారు. నియోజవకర్గ పరిధి 166 గ్రామాల్లో పార్టీ జెండా దిమ్మెలు, మున్సిపాలిటీలు, వార్డుల్లో 37 జెండా దిమ్మెలు, అనుబంధ గ్రామాల్లో 30 పార్టీ జెండా దిమ్మెలు, మొత్తం 233 ప్రాంతాల్లో పార్టీ జెండాల ఆవిష్కరణకు సిద్ధం చేశామని వెల్లడించారు. 27న ఉదయం ఆయా గ్రామాల్లో గులాబీ జెండాల ఆవిష్కరణ జరుగుతుందన్నారు. అనంతరం ర్యాలీగా వాహనాల్లో సభకు వెళ్తామని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కంబాల పరమేశ్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దశరథ్‌నాయక్, మాజీ వైస్ ఎంపీపీ బావండ్లపల్లి ఆనంద్, మాజీ సర్పంచ్‌లు రవీందర్‌రెడ్డి, లక్ష్మీనర్సింహారెడ్డి, నాయకులు రామకృష్ణ, సాయిలు, మహేశ్, సురేశ్, కృష్ణ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వంపై ప్రజల ఆగ్రహం

రజతోత్సవ సభకు కడ్తాల్ మండలం నుంచి బీఆర్‌ఎస్ శ్రేణులు తరలి రావాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కంబాల పరమేశ్, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్తా అన్నారు. మండల పరిధి మక్తమాధారం గ్రామంలో పార్టీ జెండా ఏర్పాటు పనులను వారు పరిశీలించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అయినా ప్రజలకు చేసిందేమి లేదని ఆరోపించారు. ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని, ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సభకు పార్టీ శ్రేణులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్మికులు, కర్షకులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సులోచన, మాజీ ఎంపీటీసీలు గోపాల్, చంద్రమౌలి, నాయకులు గణేశ్, జనీల్, శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

సభకు పాదయాత్రగా బీఆర్‌ఎస్ శ్రేణులు



యాత్రకు ముందు ఆలయంలో పూజలు చేస్తున్న గులాబీ శ్రేణులు

తలకొండపల్లి: ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న బీఆర్‌ఎస్ పార్టీ బహిరంగ సభకు పార్టీ మండల పరిధి దేవుని పడకల్ నాయకులు పాదయాత్రగా బయలు దేరి వెళ్లారు. ఇందులో పార్టీ గ్రామ మాజీ అధ్యక్షుడు మల్లేశ్, మండల అధ్యక్షుడు శంకర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రమేష్, స్వామిగౌడ్, లింగయ్య, రాములు, అంజయ్య, లక్ష్మయ్య, మహేశ్‌గౌడ్, వెంకటయ్యగౌడ్, శ్రీకాంత్, రామకృష్ణ, బాలయ్య, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

పాఠశాల వార్షికోత్సవం



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఉపాధ్యాయులు

కడ్తాల్: మండల పరిధిలోని ఎక్వాయిపల్లి ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీనివాస్, హెచ్‌ఎం కావలి రాజులు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని పేర్కొన్నారు. మీ పిల్లలను సర్కారు బడుల్లో చేరించాలని తల్లిదండ్రులకు సూచించారు. విద్యార్థుల ఆట పాటలు అలరించాయి. అనంతరం 5వ తరగతి పూర్తి చేసుకున్న బాలబాలికలకు గ్రాడ్యుయేషన్ డ్రెస్‌లతో కోర్స్ కంప్లీట్ సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కౌసల్య, ఉపాధ్యాయులు విజయభారతి, సునీత, సంగీత, ఉపాధ్యాయ సంఘం నాయకులు శంకర్, మల్లయ్య, శ్రీనివాసులు, కృష్ణ, శ్రీరాములు, విద్యార్థులు, స్థానిక నాయకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఫస్టియర్‌లో శ్రీవార్షికకు స్టేట్ సెకండ్ ర్యాంక్

ఇబ్రహీంపట్నం రూరల్: ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామానికి చెందిన పల్లె శ్రీవార్షిక ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో స్టేట్ రెండో ర్యాంకు సాధించింది. ఆదిబట్లలోని నారాయణ కళాశాలలో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న శ్రీవార్షిక 470 మార్కులకు 468 సాధించింది. ఆమె తండ్రి గీత కార్మికుడిగా కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిని కళాశాల సిబ్బంది తదితరులు ఘనంగా సన్మానించారు.

తలకొండపల్లిలో..



కీర్తన, బైపీసీ 433

తలకొండపల్లి: మండల పరిధి చంద్రధనకు చెందిన ఎన్నెల్ల వెంకటరెడ్డి విజయలక్ష్మి దంపతుల కుమార్తె కీర్తి.. అమీన్పూర్‌లోని ప్రైవేట్ కళాశాలలో చదువుతోంది. ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో బైపీసీ విభాగంలో 440 మార్కులకు 433 సాధించింది.

చేయూతనిస్తే.. సత్ఫలితాలు

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



పాఠశాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

తుర్కయంజాల్: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చేయూతనందిస్తే.. మెరుగైన ఫలితాలు సాధిస్తారని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి రాగన్నగూడలోని ప్రభుత్వ పాఠశాలను ఆయన సందర్శించి మాట్లాడారు. చిన్నారుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు లేవని, త్వరలో అదనపు గదుల నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుల సంఖ్యను వెంటనే పెంచాలని జిల్లా విద్యాధికారి సుశీందర్ రావుకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

కేశంపేట: మండల కేంద్రంలో ఉన్న ఈర నాగమ్మ బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్‌ను మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ హైదరాబాద్‌లో మంగళవారం ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని ఈర నాగమ్మ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మే 15వ తేదీన పుట్టపూజ, 16న కల్యాణం నిర్వహిస్తామని దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఉత్సవాల్లో మండలంలోని వివిధ గ్రామాల నుంచి ఆరెకటికలు అధిక సంఖ్యలో పాల్గొనాలని దేవాలయ కమిటీ సభ్యులు కోరారు.

మౌలిక వసతులు కల్పించండి



కమిషనర్‌ను సన్మానిస్తున్న కాలనీ అసోసియేషన్ సభ్యులు

ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల మున్సిపాలిటీ శ్రీమిత్ర కాలనీకి మౌలిక వసతులు కల్పించాలని కాలనీ అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ మేరకు మంగళవారం కమిషనర్ బాలకృష్ణను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. టీసీఎస్ ఎదుట శ్రీమిత్ర కాలనీలో నూతనంగా 110 పైగా ఇళ్లు నిర్మాణం అయ్యాయని పేర్కొన్నారు. కనీస సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. భూగర్భ డ్రైనేజీ, విద్యుత్ సదుపాయం, వీధి దీపాలు, అంతర్గత రోడ్లు, పార్కులను అభివృద్ధి చేయాలని కోరారు. దీనికి స్పందించిన కమిషనర్.. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చిరని తెలిపారు. కార్యక్రమంలో కృష్ణారావు, చందు, సంతోషి, శివచందన్, జయకృష్ణ, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, రమాదేవి పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన యూత్ కాంగ్రెస్ నేతలు



మంత్రి పొన్నంను కలిసిన నాయకులు

కడ్తాల్: బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మంగళవారం నగరంలోని గాంధీభవన్‌లో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజేశ్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు షాబుద్దీన్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీసీలకు అధిక సీట్లు కేటాయించాలని, యువతను ప్రోత్సహించాలని కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా, సంక్షేమాభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు యూత్ నాయకులు పనిచేయాలని సూచించినట్లు వెల్లడించారు. యూత్ నాయకులు రమేశ్‌నాయక్, శివప్రసాద్ తదితరులు ఉన్నారు.

ప్రైవేటుకు దీటుగా.. మజీద్‌పూర్ పాఠశాల

అబ్దుల్లాపూర్‌మెట్: మండల పరిధి మజీద్‌పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను.. సర్కారు బడి అంటే ఎవరూ నమ్మరని, ప్రైవేటుకు దీటుగా ఉంటుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం మజీద్‌పూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల(బడి పండుగ) వార్షికోత్సవం సోమవారం రాత్రి.. ప్రధానోపాధ్యాయుడు విజయ్‌భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఈ బడి ఆదర్శంగా నిలుస్తున్నదన్నారు. 'ఇంటికి వంద- బడికి చందా' అనే కార్యక్రమం చాలా బాగుందని కితాబిచ్చారు. విద్యార్థులను ప్రయోజకులను చేయడానికి కృషి చేస్తున్న హెచ్‌ఎంతో పాటు.. ఉపాధ్యాయులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆటపాటలు అలరించాయి. మాజీ సర్పంచులు సుధాకర్ రెడ్డి, లక్ష్మయ్య, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు వెంకటేశ్ గౌడ్ ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే షురూ

- అర్హుల ఎంపికపై తీవ్ర కసరత్తు
- గ్రామాల్లో అధికార యంత్రాంగం పర్యటన
- దరఖాస్తుల పరిశీలనలో బిజీ



చింతలపల్లిలో అర్హుల వివరాలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ కుసుమమాధురి

ఆమనగల్లు: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి నిజమైన అర్హులకు లబ్ధి చేకూర్చేందుకు చర్యలు చేపట్టింది. ప్రజాపాలన ద్వారా ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తుల పరిశీలనకు అధికార యంత్రాంగం గ్రామాల్లో సర్వే చేపట్టింది. అందులో భాగంగా మంగళవారం ఆమనగల్లు మండలం చింతలపల్లి గ్రామంలో ఎంపీడీఓ కుసుమమాధురి, ఎంపీఓ వినోద, గ్రామ కార్యదర్శి పవన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పర్యటించారు. అర్హుల వివరాల పరిశీలన, సేకరణ అనంతరం పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని ఎంపీడీఓ తెలిపారు.

22 నుంచి 28 వరకు

ఇందిరమ్మ ఇళ్ల అర్హుల జాబితా పరిశీలనకు అధికారులు ఈ నెల 22 నుంచి 28 వరకు గ్రామాల్లో పర్యటించనున్నారు. ఎంపీఓ వినోద 25న చిన్నంపల్లి, 26న శంకరకొండాలో పర్యటిస్తారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శరత్ 23న రాంనుంతల, 24న కోనాపూర్, 26న సింగంపల్లి, పంచాయితీరాజ్ ఏఈ అభిషేక్ 23న సీతారాంనగర్ తండా, 26న ఆకుతోటపల్లి, 27న శెట్టిపల్లి, చిన్ననీటి వనరుల శాఖ ఏఈ తిరుపతయ్య 23న మంగళపల్లి, 25న మేడిగడ్డతండా, 26న పోలెపల్లి, 28న కొత్తకుంటతండాలో పర్యటిస్తారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి అర్హుల వివరాలను పరిశీలించి, ఉన్నతాధికారులకు నివేదిక అందజేయనున్నారు.